శుక్రవారం
21 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 113

TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



## ఎస్సీల్లో బుడగజంగం

# కులం చేరిక

- ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం...కేంద్రానికి నివేదిక
- దళితులకు పెద్దపీట వేసిన ఘనత టిడిపిదన్న బాబు

**అమరావతి,మార్చి 20అక్షరవిజేత :** బుడగ జంగం కులాన్ని ఎస్సీల్లో చేర్చాలంటూ చేసిన తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదిం చింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని గతంలోనే చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు అన్నారు. దళితులకు పెద్దపీట గతంలో వేశామని, ఇప్పుడూ అందుకు కట్టుబడి పనిచేస్తున్నా మని వెల్లడించారు. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగిని, అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతిని చేశామని, ఆ ఘనత

వివరాలు 2లో

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో

# 22 మంది మావోల హతం

- నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా



**న్యూఢిల్లీ,మార్చి 20అక్షరవిజేత :** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో (22 మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రం

వివరాలు 2లో

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
- చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అభినందనలు తెలిపిని పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,మార్చి 20అక్షరవిజేత :** ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయ నకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగి ంది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొనా న్రు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీ య పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన

వివరాలు 2లో



# రుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

- ఏపీ సద్దాంగా ఊహించుకున్న జగన్
- అందుకే 700 కోట్లతో భవనాల నిర్మాణం
- జగన్‌పై మంత్రి లోకేశ్ విమర్శలు

**విజయవాడ,మార్చి 20అక్షరవిజేత :** వైసీసీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.. 30 ఏళ్ల పాటు- పదవిలో

వివరాలు 2లో

## దొంగల్లాగా రావాల్సిన

# అవసరమేముంది

- దొంగతనంగా సంతకాలు చేసి వెళితే ఎలా
- సభకు రాకుండా..సంతకాలు చేయడం సబబేనా
- ప్రజలు ఎన్నుకుంది ఇందుకేనా?
- అసెంబ్లీలో వైకాపా సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం

**అమరావతి,మార్చి 20అక్షరవిజేత :** వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనా చూశారా? అంటూ సభ్యులను స్పీకర్ ప్రశ్నిం చారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు. వైకాపా సభ్యులు ఎవరికీ కనపడకుండా దొంగ చాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహనం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. ఎన్నికైన వారు సభకు రావాలి. ప్రజల



సమస్యలపై చర్చించాలి. ప్రజలు ఎన్నుకుందే అందుకు అని గుర్తించాలని స్పీకర్ అన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు

వివరాలు 2లో

# తిరుమల క్యూలైన్ వద్ద ఘర్షణ

- పరస్పరం వాగ్వాదంలో ఒకరికి గాయాలు



**తిరుమల,మార్చి 20అక్షరవిజేత :**

తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అది కాస్తా ఘర్షణగా మారింది.చివరకు ఓ భక్తుడు ఆసు పత్రి పాలయ్యాడు. గురువారం తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద భక్తులు క్యూ లైన్‌లో నిల్చునున్నారు. ఆ క్రమంలో తన కుమారుడిని తోసిన వ్యక్తిపై అతడి తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. దీంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అదే సమయంలో క్యూ లైన్ లోని వ్యక్తులంతా కలిసి... యువకుడి తండ్రిని కొట్టారు. దీంతో ఆగ్రహించిన ఆ తండ్రి.. తన చేతిలోని గాజు బాటిల్‌తో ఎదుటి వ్యక్తిపై దాడి చేశాడు. తలకు తీవ్ర గాయం కావడంతో.. తోటి భక్తుడు ఆసుపత్రి పాలయ్యా రు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న టీటీడీ విజిలెన్స్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో జరిగిన ఘటనపై ఆరా తీశారు. గాజు సీసాతో దాడి చేసిన వ్యక్తిని వారు అదుపులోకి తీసుకున్నారు. అయితే దాడి కారణంగా ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి ప్రాణా పాయం లేదని.. అయితే బలమైన గాయం అయి తే అతడికి తగిలిందని వైద్యులు వెల్లడించారు.

# అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

- భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు






# త్వరలో పోలీస్ ఖాళీల భర్తీ: అనిత

**అమరావతి,మార్చి 20అక్షరవిజేత :** త్వరలో 10,762 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తామని హోం మంత్రి అనిత అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో 16,862 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. త్వరలో 6,100 ఉద్యోగాల నియామకం పూర్తవుతుందన్నారు. మిగిలిన 10, 762 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అనుమతి రాగానే రిక్రూట్‌మెంట్ పక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10-15 లక్షలు కుటుంబానికి ఇచ్చేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు.

# వల్లభనేని వంశీ బెయిల్‌పై తీర్పు నేటికి వాయిదా



**విజయవాడ,మార్చి 20అక్షరవిజేత :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పై తీర్పు శు క్రవారానికి వాయిదా పడింది. సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు రేపు తుది తీర్పు వెల్లడిస్తామని కోర్టు తెలిపింది.మరోవైపు, గన్నవరం టీ- డీపీ ఆఫీసుపై దాడి కేసులో వల్లభనేని వంశీని ప్రశ్నించేందుకు ఐదు రోజుల పాటు- తమ కస్టడీకి ఇవ్వాలని సీఐడీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన విజయవాడ సీఐడీ న్యాయస్థానం మూడు రోజుల పాటు- పోలీస్ కస్టడీలో విచారణ చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. కాగా, ఈ కేసులో ఆ71గా ఉన్న వంశీ ఇప్పటికే రిమాండ్ లో ఉన్నారు.

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

(మొదటి పేజీ తరువాయి)

నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు- లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు- హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపుర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు- ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు- నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఎస్సీ వర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

- వారిద్దరి వల్లనే వర్గీకరణకు న్యాయం దక్కింది
- మందకృష్ణ గుండె ధర్యంతో మాదిగలకు బలం
- ఎస్సీవర్గీకరణ చర్చలో పవన్ కళ్యాణ్

**అమరావతి,మార్చి 20:**ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు- ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూ ములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టు-బడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గికరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులో భాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

## వెలుగుబండ జలాలలతోనే సమస్యకు పరిష్కారం

**- మార్కాపురం జిల్లా హామీని నిలబెట్టుకోవాలి**

**మార్కాపురం,మార్చి 20:** ఏడారిగా మారుతున్న పశ్చిమ ప్రకాశంలో వెలుగొండ జలాలు పారించడం ఒకటే మార్గ మని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు పేర్కొన్నారు. దీంతోపాటు ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణం ప్రభుత్వమే నిర్మించాలన్నారు. మార్కాపురం జిల్లా చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఓట్లు సీట్లు కోసమే ఈ ప్రాంత ప్రజలను వాడుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఈ ప్రాంతంలో పర్యటించిన చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. ఆ హామీలు ఏ ఒక్కటి నెరవేర్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు.

## ఎస్సీల్లో బుడగజంగం కులం చేరిక

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీదని అన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను. జిల్లాల వారీగా కేటగిరి విభజన చేయాల్సి ఉంటుంది. జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా కేటగిరిల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఏబీసీడీ కేటగిరి విభజన కోసం 1996లో కమిటీ- వేశాం. ఉమ్మడి ఏపీలో రేషనలైజేషన్, కేటగిరిలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే నని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ- అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ- వేసినప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన. ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితనం రూపుమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు, మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం అని వివరించారు. లోక్‌సభ స్పీకర్‌గా ఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం అంటూ.. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభాభారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదేనన్నారు. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సీఎస్‌గా చేసింది తెదేపానే. నేను యునైటె-డ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు కీలక పదవులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసిందని అన్నారు. ఎస్సీ కోసం రూ.8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల, మాదిగ సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టు-బడి ఉన్నా. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నా. రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పీపీపీ విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పీ4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటు నందించాలి. పేదరికంలో ఉన్న 30లక్షల కుటు-ంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు- చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

## చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

(మొదటి పేజీ తరువాయి)

156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## రుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శిశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శిశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

- భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ,మార్చి 20:** ఇటీవల కాలంలో విడాకులు, తప్పుడు కేసులను పేర్కొంటూ భర్తల్ని హింసించే భార్యల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా లేని భరణాన్ని డిమాండ్ చేస్తున్నారు. వీటిపై ఇటీవల సుప్రీంకోర్టుతో పాటు- పలు హైకోర్టులు కీలక వ్యాఖ్యలు చేశాయి. తాజాగా, ఢిల్లీ హైకోర్టు మహిళ దాఖలు చేసిన భరణం పిటిషన్‌పై కామెంట్స్ చేసింది. సంపాదించే సామర్థం ఉన్న, అర్హత కలిగిన మహిళలు తమ భర్తల నుంచి మధ్యంతర భరణాన్ని కోరకూడదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. గురువారం ఓ కేసులో జస్టిస్ చంద్రధారి సింగ్ మాట్లాడుతూ.. సీఆర్‌పీసీ లోని సెక్షన్ 125(భార్యలు, పిల్లలు, తల్లిదండ్రుల పోష) జీవిత భాగస్వాముల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి, భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ ఉద్దేశమని, 'పని చేయకుండా ప్రోత్సహించేందుకు కాదు' అని అన్నారు. దీంతో విడిపోయిన భర్త నుంచి మధ్యంతర భరణాన్ని నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ని హైకోర్టు కొట్టివేసింది. ఆస్ట్రేలియా నుంచి మాస్టర్స్ డిగ్రీ, దుబాయ్‌లో పనిచేసిన అనుభవం కలిగిన మహిళ భరణాన్ని డిమాండ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పిటిషనర్‌గా ఉన్న మహిళలకు ప్రపంచ వ్యవహారాలపై విస్తృత అవగాహన ఉందని, బలమైన విద్య నేపథ్యం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. జీవనోపాధి కోసం భాగస్వాములపై ఆధారపడే మహిళల మాదిరిగా కాకుండా, ఆమె స్వయంగా సంపాదించే అవకాశం ఉందని, భరణంపై ఆధారపడకుండా ఉద్యోగం వెతుక్కోవాలని కోర్టు ఆమెకు సూచించింది.

## వర్షాకాలానికి ముందే కాలువల్లో పూడికతీత

**- అధికారులకు మున్సిపల్ శాఖ కార్యదర్శి ఆదేశాలు**

**అమరావతి,మార్చి 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాలతో మున్సిపాలిటీల్లో స్వచ్ఛతపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని డ్రెయిన్లలో సిల్ట్ తొలగించాలి అని సూచించారు. సిల్ట్ తొలగింపుపై ప్రతి వారం నివేదికలు పంపించాలి అని తెలిపారు. చెత్త డంపింగ్ సైట్లలో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి సీసీటీ-వీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి అని పేర్కొన్నారు. ఇక, సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వాడకంపై కఠినంగా వ్యవహరించాలి అని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ-లో ఖచ్చితంగా ఒక మోడల్ స్వర్ణాంధ్ర పార్క్ ఏర్పాటు- చేయాలి అని చెప్పారు. పచ్చదనం, పార్కుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి అని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రా ప్రచారాన్ని నిజమైన ప్రజల కార్యక్రమంగా రూపొందించాలి ఐఏఎస్ అధికారి సురేష్ వెల్లడించారు.

## దొంగల్లాగా రావాల్సిన అవసరమేముంది

(మొదటి పేజీ తరువాయి)

సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిష్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలుమిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాధ రెడ్డి, విశ్వేశరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్టు- తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ప్రశ్నలు అడిగి కొంతమంది సభ్యులు సభలో లేకుండా వెళ్లిపోతున్నారని, దీని వలన అసలు ప్రశ్నలు అడగాల్సిన సభ్యులు అవకాశం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన 7 గురి ఎమ్మెల్యేల పేర్లను సభాపతి అయ్యన్న పాత్రుడు సభలో చదివి వినిపించారు. వైకాపా సభ్యులు బాలనాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యలింగం, విరూపాక్ష, విశ్వేశ్వరరాజు, ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, దాసరి సుధ సంతకాలు చేసినట్లు తేలిందని స్పీకర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం తర్వాత వీరెవరూ సభకు హాజరు కాలేదన్నారు. వేర్వేరు తేదీల్లో వీరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్టు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. హాజరుపట్టిలో వారి సంతకాలు ఉన్నా వాళ్లు సభకు వచ్చినట్టు స్పీకర్‌గా తాను గుర్తించ లేదన్నారు.ఓటేసి గెలిపించిన ప్రజలకు తలవంపులు తేవొద్దంటూ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

## విశాఖ, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి

- పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ
- సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం
- సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి



**అమరావతి,మార్చి 20 :** విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ తీసుకురాబోతున్నట్టు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. విశాఖపట్నంలో సినీపరిశ్రమ అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలన చిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి... కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు- తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ద్వారా లేక పీపీపీ మోడ్‌లో స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా.. గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు- వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## సారా బట్టి పై దాడి ఎస్ఐ కే షరీఫ్

**70 లీటర్లు నాటు సారా.**
**100 లీటర్లు పులిసిన బెల్లపుఊట.**
**సారా కి ఉపయోగపడే పాత్రలు ధ్వంసం.**
**ఒక వ్యక్తి అరెస్టు.**



**అక్షరవిజేత ,దేవీపట్నం :**అల్లూరి సీతారామరాజు రంపచోడవరం రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఎస్ రామన్నపాలెం గ్రామ చివర్న నాటు సారా తయారు చేస్తున్నారని వచ్చిన సమాచారమేరకు దేవీపట్నం ఎస్ఐ కె షరీఫ్ తన సిబ్బందితో దాడులు నిర్వహించి 70 లీటర్ల నాటు సారా కవర్లో కట్టి ఉన్న వాటిని గుర్తించారు.పక్కనే ప్లాస్టిక్ డ్రమ్ములో 100 లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను సారా కాచేందుకు ఉపయోగించే పాత్రలను ధ్వంసం చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్సై కే షరీఫ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాటు సారా విక్రయిస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అలవాటు పడి యువత చేతులారా కుటుంబాలు చిన్నాభిన్నం చేసుకుంటున్నారని సారా మహమ్మారి ని ఎవరైనా అమ్మిన ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని తేల్చి చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో మద్యం మత్తులో అనేక రకరకాల గొడవలు, యాక్సిడెంట్లు కారణం అవుతున్నారని అటువంటి మత్తు పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని అన్నారు. మండలంలో ఎవరి దగ్గరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సమాచారం ఉంటే డైరెక్ట్ గా స్టేషన్ నెంబర్ 94409 00763 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతానని చెప్పారు.

## నియోజకవర్గంలో ఏఎంసీ ఫీవర్

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం):**నియోజకవర్గంలో ఏఎంసి ఫీవర్ మొదలైంది.ప్రభుత్వం అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీల రిజర్వేషన్ ఖరారు చేయడంతో బిజెపి, టిడిపి, జనసేన పార్టీల నుంచి ఆశావాహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తాడేపల్లి గూడెం ఏఎంసి చైర్మన్ పదవి ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఆ సీటు దక్కించుకోవాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు మూడు పార్టీల నుంచి తక్కువగా ఉండటంతో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరూ ఆ సీటు తమకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం నుంచి పెంటపాడు మండలం నుంచి ఎస్సీ నాయకులు మూడు పార్టీలు ఇన్చార్జిలను కలిసి ఏఎంసీ చైర్మన్ పదవికి తమకు ఇప్పించాలంటో క్యూ కట్టారు. దీంతో మూడు పార్టీల నుంచి ఆశావాహుకుల జాబితా సిద్ధం చేసే పనిలో ఇన్చార్జిలు పడ్డట్టు సమాచారం. మరో పక్క తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తమ సొంత పార్టీ వారికి ఏఎంసీ పదవి కట్ట పెడతారా, లేక మిత్రపక్షాలైన బిజెపి టిడిపి టిడిపి పార్టీల లో వారికి అవకాశం ఇస్తారా అనే దానిపై సర్వత్ర చర్చ సాగుతోంది.

## ప్లాస్టిక్ భూతం ప్రాణాంతకం .. పెన్షనర్స్ అసోసియేషన్, ఎస్టివో...



**అక్షరవిజేత,భీమవరం :**పర్యావరణం సమతుల్యంగా ఉంటే సమాజం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని, ప్లాస్టిక్ భూతం ప్రాణాంతకమని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గాతల జేమ్స్, భీమవరం ఎస్ టివో అల్లూరి రవివర్మ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం క్విట్ ఇండియా స్థూపం వద్ద ట్రెజరి సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు.వారు మాట్లాడుతూ 3 నెలలుగా భీమవరం పట్టణం లో ప్లాస్టిక్ నిషేధంపై జరుగుతున్న ప్రచారానికి ఒక మంచి స్పందన ఉందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ గుడ్డ సంచులనే వినియోగించాలని అన్నారు. వ్యాపారస్తులు ప్రజలు సహకరించాలని అన్నారు. అనంతరం సిబ్బందికి గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ రాజు,సీతారామరాజు,మంతెన వెంకటరామరాజు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు,కంతేటి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య తీరాలంటే మాస్టర్ రింగ్ రోడ్డు కావాలి .. ఎమ్మెల్యే అంజిబాబు...



**అక్షరవిజేత,భీమవరం :**వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం లో భీమవరం పట్టణం ప్రథమ మని, ప్రధాన సమస్య ట్రాఫిక్ అని, ఆ సమస్య తీరాలంటే మాస్టర్ రింగ్ రోడ్డు తప్పనిసరి అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. గురు వారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు ట్రాఫిక్ సమస్య పై మాట్లాడారు. భీమవరంలోని యనమదుర్రు డ్రేయిన్ పై మూడు బ్రిడ్జీలు నిర్మించామని, వారికి అప్రోచ్ రోడ్లు లేవని, ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, మాస్టర్ రింగ్ రోడ్డు వేస్తే గాని ట్రాఫిక్ సమస్య తీరుతుందని, మాస్టర్ రింగ్ రోడ్డు తీసుకోవాలని ఎమ్మెల్యే అంజిబాబు కోరారు.

# అవార్డులన్నీ ఆయనకే సొంతం..



**సాహిత్య కవిత్వంలో అనర్గల కఠోర శ్రమ ఆయన వశం..**
**భోధించేది ఆంగ్లభోదన...తెలుగు సాహిత్యం పై మక్కువ ఎక్కువ..**
**కవిత్వాల రచనలో దిట్ట రామాయణం దుర్గా ప్రసాద్**







**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో:**సాధారణంగా ఒక ఉపాధ్యాయుడికి తాను బోధించే సబ్జెక్ట్ పై మమకారం ప్రేమ ఉండటం సహజంగా చూస్తుంటాము. అందులో ఇంగ్లిష్ సబ్జెక్ట్ భోదించే ఉపాధ్యాయులు అంటే మరీ ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు పాఠశాలలో నైతేనేమీ జనావాసాలలో, సమాజంలో తన అనర్గల ఆంగ్లంతో తన విద్యాబోధన భాషయొక్క ప్రతిష్టను పెంపొందించేందుకు దోహదపడతారు.. కానీ అందుకు విభిన్నంగా తన మాతృభాష అయిన తెలుగును తెలుగు సాహిత్యాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే దిశగా అనర్గళమైన తెలుగు సంస్కృతిక భాషలో అనర్గళంగా సొంతం కవిత్వాలను స్వయంగా రచించి..పదిమందిలో స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఇస్తూ.. సాహిత్య కళా అవార్డులన్నీ ఆయనకే సొంతం అయ్యేలాగా.. తనకు తెలుగుపై ఉన్న మమకారాన్ని తన కంఠం ద్వారా బాహ్య ప్రపంచానికి తన లోని ప్రతిభను కనపరుస్తూ.. “ శభాష్ కవి రామాయణం దుర్గా ప్రసాద్ “ అని పలువురి ప్రశంసలను అందుకుంటున్నాడు..ఓ ఆంగ్ల ఉపాధ్యాయుడు. మర్రిపాడు మండలం ఖాదర్ పూర్ గ్రామానికి చెందిన ఉపాద్యాయుడు (కవి) రామాయణం దుర్గా ప్రసాద్.చిన్నప్పటినుండి తెలుగు పద్యాలపై తెలుగు సంస్కృతిక రచనలపై ఎక్కువ మక్కువ చూపుతూ అటు విద్యాభ్యాసంలో తనదైన శైలిలో ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యను అభ్యసించిన పాఠశాలకే విద్యా బోధనచెప్పే ఉపాధ్యాయుడిగా అడుగుపెట్టి తన మొదటి విజయాన్ని జయించాడు. విద్యా బోధన చేసేది పేరుకి ఆంగ్లమే కానీ సంస్కృత పద్యాలు మరియు సొంతంగా రచించిన కవిత్వాలతో తనతోటి స్థాయి ఉపాధ్యాయుల మొదలు పై స్థాయి రాజకీయ నాయకులు వద్దనుండికూడా ప్రశంసలు వెల్లువెత్తిన రోజులు లేకపోలేదు. తాను స్టేజ్ ఎక్కి తన పర్ఫామెన్స్ ఇస్తే చాలు అవార్డులన్నీ ప్రథమ స్థానంలో ఆయనకే సొంతం అవుతాయి. ఇలా తనకు అన్నం పెట్టే విద్యాబోధన సబ్జెక్టుకు ప్రాముఖ్యత ఇస్తూ అదే సమయంలో తన మాతృభాషను గౌరవిస్తూ తనలోని కవిత్వ,రచయిత కళకు సమన్యాయం చేస్తూ.. సమాజంలో నిత్యం జరిగే మంచి చెడును విద్యార్థుల దృష్టికి తీసుకెళ్లి మంచి నడవడికతో కూడిన క్రమశిక్షణను తను పనిచేస్తున్న పాఠశాలలో మరియు సమాజంలోని తన వద్ద విద్యాభ్యాసం పొంది ప్రస్తుతం ఉన్నత స్థాయికి చేరిన ప్రముఖులు ప్రశంసల వర్షం రామాయణం దుర్గాప్రసాద్ పై కురిపిస్తున్నారు.

# కన్నతండ్రిని హతమార్చిన కసాయి కొడుకు...







**మద్యం మత్తులో కొట్టి చంపి అటవీ ప్రాంతంలోకి పరారి..**
**నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు.**





**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**నవమాసాలు మోసి కనిపెంచిన కొడుకు తమను వృద్ధాప్యంలో కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటాడని ఎన్నో అశలు పెట్టుకొని ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రాణానికి ప్రాణంగా పెంచి పోషించి ప్రయోజకుడు అవ్వాల ని జాగ్రత్తగా చూసుకుంటుంటారు. ఆ ఆప్యాయతను ప్రేమను మరచిన ఓ కర్కశ కొడుకు కన్న తండ్రిని మద్యం అనే మహ మ్మారి మత్తులో అతిదారుణంగా హతమా ర్చాడు. ఈ సంఘట న మరెక్కడో కాదు మర్రిపాడు మండల పరిధిలోని చుంచులూరు గ్రామం హరిజనవాడలో చోటుచేసు కుంది.చుంచులూరు హరిజనవాడకు చెందిన చీలపోగు చిన్నయ్య ( 43సం )అనే వ్యక్తిని తన కన్నకొడుకు శివకుమార్ (23సం)చేతిలో హతమా య్యడు. గ్రామస్తుల సమాచారం మేరకు బుధవారం నాడు సుమారు రాత్రి 10గంటల 45నిముషాల సమయంలో మృతుని స్వగ్రామమైన చుంచులూరు హరిజనవాడలో ఇంటివద్ద ఉన్న తండ్రిని పూటుగా మద్యం సేవించిన కన్న కొడుకు మద్యం మత్తులో కర్రతో విచక్షణ రహితంగా కొట్టి మరియు కాళ్ళతో కొట్టి హత్య చేసిన అమానుష ఘటన చోటుచేసుకుంది హత్య చేసిన పిమ్మటే గ్రామ పరిధి లోని అటవీ ప్రాంతంలోకి పరారయ్యా డని స్థానికులు సమాచారం తెలిపారు.సమాచారం అందుకున్న ఆత్మకూరు సీఐ గంగాధర్ మరియు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేయనుకోని కేసు నమోదు చేసుకోని నిందుతుని కోసం పోలీసులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టాగా అటవీ ప్రాంతంలో నిందితుడు స్థానికులకు దొరికాడు. దొరికిన నిందితుడికి స్థానికులు దేహశుద్ధిచేసి పోలీసులకు అప్పగించారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :**భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వారి ఆలోచనలు అద్భుత ఆవిష్కరణ మూలం కావాలని సిబిఐ మాజీజాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి లోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులు పాటు నిర్వహించే టెక్ యుఫోరియా 2కె25 సాంకేతిక ఉత్సవాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మిమ్మల్ని మీరు మార్చుకుంటూ ముందుకు సాగాలని యువతకు సూచించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొంది, నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ అనుసరిస్తున్న విధానం వల్ల మన వాళ్ళు మాకు వీసా వస్తుందో రాదో అని, గ్రీన్ కార్డు వస్తుందో రాదో అని ఆందోళన చెందుతున్నారు కానీ భారత దేశానికి వెన్నెముక లాంటి మీలాంటి యువత తలచుకుంటే మన వాళ్ళు అమెరికా ఎంబసీ ముందు వీసాల కోసం ఎదురు చూడటానికి బదులు అమెరికన్ దేశస్తులే మన భారతదేశ ఎంబసీ ముందు నిలబడి వీసాల కోసం ఎదురు చూసే పరిస్థితిని తీసుకునిరాగలరన్నారు. టెక్నాలజీ అనేది రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదని దానిని జాగ్రత్తగా వాడాలన్నారు. ఒక పదమూడేళ్ళ కుర్రాడు టెక్నాలజీని వాడి హార్ట్ ఎటాక్ ను పసిగట్టగలిగే యాప్ ను తయారు చేసిన విధంగా ఆలోచన చేస్తే, మరొక ఘటనలో ఇంకొందరు టెక్నాలజీని చెడు మార్గంలో ఉపయోగించి, ఒక అమ్మాయి జీవితాన్ని పాడు చేసి జైలుపాలు అయ్యారని అం దుకే టెక్నాలజీని మీరు ఎలా నేర్చుకున్నారు అన్న దాని కంటే దానిని ఎలా ఉపయోగించారు అన్నదే ముఖ్యమన్నారు. ఒక్కోసారి సొంతంగా చేసే దాని కంటే సమిష్టిగా చేసిన దానిలో మంచి ఫలితాలు వస్తాయని, అందుకే మీలో మీరు కొంతమంది గ్రూపులుగా ఏర్పడి సమాజంలో ఉన్న సమస్యల ను అవగాహన చేసుకుని వాటి పరిష్కారం కోసం పనిచేస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించ గలరని తెలిపారు .సాంకేతిక ఉత్సవానికి సంబం ధించి ఒక లఘు చిత్రాన్ని, పోస్టర్లను ఆయన విడుదల చేసారు. కళాశాల పాలక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంథి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ భాస్కరరాజు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ కోశాధి కారి బాల కాశయ్య,సంయుక్త కార్యదర్శి పాబోలు వెంకటే శ్వర రావు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, సాంకేతిక ఉత్సవ కన్వీనర్ డాక్టర్ రాంబాబు, వివిధ విభాగాల అధిపతులు, వివిధ కళాశాలల నుండివిచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉగాది కవిత పద్య పోటీలు...



**అక్షరవిజేత,భీమవరం :** మన సంస్కృతి సాంప్రదాయా లు చెరగని ముద్రలని, ఉగాది సంక్రాంతి, దసరా లాంటి పండుగలు మన సంప్రదాయ పండుగలని అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సర్ సివి రామన్ స్కూల్లో విద్యార్థులకు ఉగాది కవిత పద్య అట పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు సంప్రదాయ పండుగపై కవిత పద్యాలు అందరినీ అలరిస్తున్నాయని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత, ఉపాధ్యాయులు వరలక్ష్మి, పార్వతి మాట్లాడుతూ 36 ఏళ్లుగా ఉగాది పండుగ విశిష్టత పై ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 63 మంది విద్యార్థులకు ఉగాది కవితలు,తెలుగు పద్యాలు,కథనికలు పోటీలు నిర్వహించామని, 14 మంది గెలుపొందారని, వారికి ప్రశంసా పత్రలను అందించామని అన్నారు.


# తెలుగు ఇండస్ట్రీలో ఎవర్ గ్రీన్ సోగ్గాడు శోభన్ బాబు...

**కుటుంబ కథ చిత్రాల కథ నాయకుడు శోభన్ బాబు .. భట్టిప్రోలు...**



**అక్షరవిజేత,భీమవరం :** తెలుగు ఇండస్ట్రీలో ఎవర్ గ్రీన్ సోగ్గాడు శోభన్ బాబు అని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. నటభూషణ్ శోభన్ బాబు17వ వర్ధంతి కార్యక్రమాన్ని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా శోభన్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భట్టిప్రోలు మాట్లాడుతూ అందాల నటుడు, కరుణా సముద్రుడు శోభన్ బాబు అని, కుటుంబ కథ చిత్రాలకు కథ నాయకుడిగా శోభన్ బాబు నటన ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని, ఇప్పటికీ ఆయనంటే పడి చచ్చిపోయే అభిమానులున్నారు. భీమవరంలో సేవా సమితి ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. బొండా రాంబాబు, కారుమూరి (స్వాతి) భాస్కరరావు, అడ్డాల సత్యనారాయణ, కంచర్ల భాస్కరరావు గుప్తా,పెదపాటి రాజబాబు, లోయ వేణు బెనర్జీ కార్యక్రమంలో పాలుగొన్నారు.

# మనస్థాపంతో చెట్టుకి ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య..





**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల పరిధిలోని రాజలపాడు గ్రామ అటవీ ప్రాంతంలో రాజలపాడు గ్రామానికి చెందిన నారు భక్కి రెడ్డి (70సం) అనే వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. వివరాల్లోకి వెళితే స్థానికుల వివరణ మేరకు మృతుడు నారు భక్కిరెడ్డి అతని భార్య వెంకటమ్మ (65సం) పక్షవాతం వ్యాధితో బాధపడుతూ గత నెల క్రితం మంచం పట్టిన సందర్భంగా మృతుడి భార్య ఆరోగ్య పరిస్థితి క్షీణించిన నేపథ్యంలో మనస్థాపానికి గురవ్వి గ్రామ పరిధిలోని అరవి ప్రాంతంలోకి వెళ్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న సబ్ ఇన్స్పెక్టర్ కాసుల. శ్రీనివాసరావు మృతదేహం వద్ద క్షుణ్ణంగా పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొసాగిస్తున్నామని తెలిపారు.

# బోస్ కి న్యాయం జరగాలని రోడ్ మీద దర్న చేసిన గ్రామస్తులు






**అక్షర విజేత జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి మండలం తాటియకులాగూడెం గ్రామంలో గత మూడు రోజుల క్రితం నిద్రించిన వున్నా గంధం బోస్ అనే వ్యక్తిని తల మీద బలంగా కొట్టడం జరిగింది రెండు రోజులు ప్రాణాలతో పోరాడి చనిపోయాడు బోస్ కి న్యాయం జరగాలని చంపిన వ్యక్తి ఎవరో తెలియాలని గ్రామ ప్రజలు తోడ్డెకి ధర్నా చేశారు.

# మా పాతూరు స్మశాన వాటికకు దారేది...

**ఆందోళన చెందుతున్న దిరుసుమర్రు గ్రామస్తులు...**
**సుమారు ఏడు కులాలకు చెందిన స్మశాన వాటిక దారిని మూసివేసిన**
**ఉదాంతం ఆలస్యంగా వెలుగులోకి వైనం...**
**గ్రామ పెద్దలు సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వైనం...**
**త్వరలో మీ స్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అంజిబాబు...**









**అక్షరవిజేత,భీమవరం:** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం దిరుసు మర్రు గ్రామ శివారు హరిజన వాడ వాటర్ ట్యాంక్ వెనుక భాగం సర్వే నెంబర్ 202 రోడ్డు స్మశానానికి వెళ్లే దారి మూసివే సిన ఘటన దిరుసుమర్రు గ్రామంలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది సదరు గ్రామస్తు లు కథనం ప్రకారం గోడపాటి దానియేలు హయాం లోనే దిరుసుమర్రు పాతూరు గ్రామ స్మశాన వాటికకు దారిని రోడ్డు ను నిర్మించడం జరిగిందని ఈ రోడ్డును మా తాత ముత్తాతల నుండి మా స్మశాన వాటికకు వినియోగిస్తున్నామని ఒక ఊరికి చెందిన సమస్యను రెండు రాజకీయ పార్టీలకు చెందిన సమస్యగా దిరుసు మర్రు గ్రామంలో చోటు చేసుకుంది సదరు గ్రామ పెద్దలు ఈ సమస్యను రాష్ట్ర పీఏసీ చైర్మన్ పులపర్తి రామాం జనేయులు అంజిబాబు కు దృష్టికి తీసుకువెళ్లగా స్థానిక ఎమ్మెల్యే అంజి బాబు ఎమ్మా ర్వో దృష్టిలో పెట్టి త్వరలో ఈ స్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు

# వాటర్ ట్యాంకులను తప్పని సరిగా క్లోరినేషన్ చేయ్యాలి

**డయేరియా కేసులు పూర్తిగా అదుపులోకి.**
**కలెక్టర్ పి ప్రశాంతి.**





**గోపాలపురం అక్షర విజేత:** డయోరియా కేసులు రాకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్. పి ప్రశాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రంపెద్దగూడెం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి, ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో సత్య సాయి తాగునీటి సరఫరా చేస్తున్న వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ వడగాల్పులు తీవ్రత దృష్ట్యా ,వాతావరణ లోని మార్పులు, ప్రజలకు శుద్ధిచేసిన త్రాగునీటిని సరఫరా చేయాల్సి ఉందన్నారు. ఈ గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండాశుద్ధి చేసిన త్రాగునీరు సరఫరా చేయాలి అన్నారు. నీటి నమూనాలు ల్యాబ్ లో పరీక్షించడం జరిగిందన్నారు. వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ చేయడం, స్వచ్ఛమైన త్రాగునీరు నిరంతర ప్రజలకూ అందించడం సాధ్యం అవుతుందని తెలిపారు. స్టోరేజ్ ట్యాంకుల పై మూతలు ఉంచడం, నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ లకు పంపించి పరీక్షించడం జరగాలని, గ్రామంలో శానిటేషన్ మెరుగైన రీతిలో నిర్వహించడంతో పాటు గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామం లో డయేరియా పూర్తి అదుపులో ఉందన్నారు. ప్రజలువేసవి దృష్ట్యా కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగకుండా ఉండాలనీ, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకి వెళ్లడం, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలనీ ఆదేశించారు.కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ టి రాజీవ్, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జి టీవీ అజయ్ బాబు, ఏ ఈ బంగారయ్య, గ్రామ కార్యదర్శి వి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అట్టడుగు వర్గాలకు

# అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం అక్షర విజేత :** ఎస్సీ వర్గీకరణ పేదరిక నిర్మూలన కోసం, సమానత్వం తీసుకురావడం కోసం ఉద్యోగాల అవకాశాలు కల్పించడం సాధ్యమవుతుందని, గోపాలపురం నియోజవర్గం ఎమ్మెల్యే, మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. గురువారం అమరావతి అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం ఎమ్మెల్యే మద్దిపాటి. వెంకటరాజు మాట్లాడుతూ తరతరాలుగా పేదరిక నిర్మూలన కోసం సమసమాజ కోసం, అట్టడుగు వర్గాల చేస్తున్న పోరాటం, వాటి ఫలితాలను చూస్తున్నాము అని అన్నారు. రాజకీయ పార్టీలు అనేక కోణాల్లో చూసినప్పటికీ తెలుగుదేశం పార్టీ సామాజిక బాధ్యతగా తీసుకొని, వివక్షతను రూపుమాపేందుకు ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ 1984లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి, నారా చంద్రబాబునాయుడు సాంకేతిక పరిజ్ఞానంతో పాఠశాలలను మరింత అభివృద్ధి చేశారని నా ఉన్నత చదువుకి ఎంతో దోహద పడిందని అన్నారు. సంపన్నులు చదివే చదువుతోపాటు నేను కూడా కష్టపడి చదివి సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగ అవకాశాలు రావడం, సంపన్న వర్గాల తో పాటు విదేశాల్లో ఉద్యోగాలు రావడం, తధానంతరం శాసనసభ్యులు సమావేశాల్లో మాట్లాడే అవకాశం కల్పించారని అన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ తీసుకున్న సంస్కరణలు, ఈ సమాజంలో సమానత్వానికి తీసుకురావడానికి ఎంతో కృషి చేసిందని అన్నారు. నాలాంటి సామాన్య దళిత కుటుంబంలో పుట్టిన సంపన్న వర్గాలతో పాటు గౌరవం ,అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ స్ఫూర్తితో, హక్కులు బాధ్యతలను, మానవతా వాది చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని అన్నారు. కొన్ని కమిషన్లు వేసి, ఉప కులాల మధ్య ఉన్న సంఘాల అభిప్రాయాలను తీసుకొని, ఏబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలపడం గర్వకారణం అని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి మరియు మహిళకు తీవ్ర గాయాలు







**అక్షర విజేత కోటనందూరు.:** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన కాళ్ల వెంకటేశ్వర్లు రోడ్డు ప్రమాదంలో గురువారం మృతి చెందాడు. మృతి చెందిన వెంకటేశ్వర్లు గత కొంత కాలంగా గోలుగొండ పేట లో కాపురం ఉంటున్నాడు.అక్కడ చిన్న కిరాణా దుకాణం నడుపు కొనుచున్నాడు. ఆయిల్ కోసమని టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్ పై కోటనందూరు వెళ్తుండగా గొలుగొండ పేట గ్రామానికి చెందిన బర్ల వరలక్ష్మి అనే ఆమె లిఫ్ట్ అడగగా ఆమె ఎక్కించుకొని వెళ్లగా ఈ ఘటన జరిగింది. అనకాపల్లి జిల్లా, నాతవరం మండలం, గునుపూడి నుండి అగ్రహారం వెళ్లేందుకు దాన్యం లోడ్ తో అతి వేగముగా వెళ్ళటం వలన ట్రాక్టర్ వెనుక భాగం టైర్లు మోపెడ్ పై ప్రయాణిస్తున్న వారిపై ఎక్కడం వల్ల ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మహిళ వరలక్ష్మికి తీవ్ర గాయాలు అయ్యాయి. కోటనందూరు అల్లిపూడి రోడ్ లో జీడి పిక్కల ఫ్యాక్టరీ దగ్గర ఈ ఘటన జరిగింది. ఘటనా స్థలానికి కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫైనాన్స్ షాప్ దొంగతనం కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్






**అక్షరవిజేత,. కైకలూరు:-** మార్చి 3 వ తేదీన కైకలూరు గ్రామంలోని గోల్డ్ షాప్ సెంటర్ వద్ద మహాలక్ష్మి ఫైనాన్స్ షాప్‌కు గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి బంగారు బ్రాస్లెట్‌ను తాకట్టు పెట్టి షాప్ ఓనర్ మేంట దీలిప్ వద్ద నుండి రూ. 90,000 నగదు తీసుకొని వెళ్లిపోయారు. అనంతరం, కార్తికేయ ఫైనాన్స్ షాప్‌లో కూడా బంగారం తాకట్టు పెట్టే ప్రయత్నం చేయగా, షాప్ ఓనర్ శివ వరప్రసాద్‌కు అనుమానం వచ్చి ప్రశ్నించగా, ఆ నిందితులు బటన్ చాకు చూపించి బెదిరించి రూ. 1,50,000 నగదు దోచుకుని పరారయ్యారు. ఈ ఘటనపై ఫైనాన్స్ షాప్ యజమాని మేంట దీలిప్ కుమార్ ఫిర్యాదు మేరకు, కైకలూరు టౌన్ పోలీసులు మార్చి 14 న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కైకలూరు టౌన్ సిఐ పి. కృష్ణ ఆదేశాల మేరకు, ఎస్ఐ డి. వెంకట్ కుమార్ నేతృత్వంలో పోలీసు బృందం మార్చి 20 న కైకలూరు గ్రామంలోని కోరుకోల్లు రోడ్డు హిందూ స్మశాన వాటిక సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, ఎరుపు రంగు సుజుకి బ్రీజా (TS 05 EP 9595) కారులో అనుమానాస్పదంగా వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీస్ సిబ్బంది వారిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.అరెస్టైన నిందితులు: 1.కడియాల వెంకటేశ్వరరావు వయస్సు 40, రామవరపడు గ్రామం, జల్దంకి మండలం, నెల్లూరు జిల్లా, చౌక్కాపు మణికంఠ వయస్సు 32,మెంటాడ గ్రామం మండలం, విజయనగరం జిల్లా.3.ఉన్నం చంద్రమోహన్ వయస్సు 54, కావలి గ్రామం మండలం, నెల్లూరు.

నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసిన వస్తువులు: రూ. 88,000/- నగదు నఖిలి బంగారపు 4 చైన్లు నఖిలి బంగారపు 4 బ్రాస్లెట్లు 3 మొబైల్ ఫోన్లు నేరానికి ఉపయోగించిన బటన్ చాకు ఎరుపు రంగు సుజుకి బ్రీజా (TS 05 EP 9595) కారు అరెస్టైన నిందితులను న్యాయస్థానానికి హాజరుపరచి జుడిషియల్ రిమాండ్ కు తరలించారని కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ డి.వెంకట్ కుమార్ తెలిపారు.

# వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు

**వేసవిలో త్రాగునీటి సరఫరాపై వారంలోగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి- అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం**

**అక్షరవిజేత,. ఏలూరు:-**రానున్న వేసవిలో జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం వేసవిలో త్రాగునీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో ఆయా గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేసవిలో త్రాగునీటి సరఫరాపై వారం రోజులలోగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని, మండలస్థాయి అధికారులు



త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కాలువలకు నీటిని నిలిపివేసే లోగా జిల్లాలోని అన్ని గ్రామాలలోని త్రాగునీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, బోర్ వెల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు రక్షిత త్రాగునీటి పథకాలలోని ఫిల్టర్ బెడ్స్ కు మరమ్మత్తులు చేయించాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పురోగతిలో ఉన్న 325 పనులతో పాటు, ఇంకా ప్రారంభించని 108 పనులను కూడా దశలవారీగా చేపట్టి జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ అందించే కార్యక్రమంలో భాగంగా మొత్తం 4 లక్షల 74 వేల 978 గృహాలకు గాను, 4 లక్షల 6 వేల 14 గృహాలకు కుళాయి కనెక్షన్ అందించడం జరిగిందని, మిగిలిన గృహాలకు కూడా నిర్దేశించిన సమయంలోగా కుళాయి కనెక్షన్లు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, ఐటిడిఏ కె. రాములు నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇరిగేషన్ ఎస్ఈ లు జి. త్రినాథ బాబు, పి . నాగార్జునరావు, డిపిఓ అనురాధ, ఐ సి డి ఎస్. పీడీ శారద, డిఎంహెచ్ఓ డా. మాలిని, డ్వామా పీడీ కే.వి. సుబ్బారావు, భూగర్భ జలశాఖ డిడి పి .ఎస్. విజయ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

# పోటీ పడి చట్టాల్ని ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలు, తొత్తులుగా మారిన ఎమ్మెల్యేలు ఇది ఎక్కడి న్యాయం..

**భారత్ ఆదివాసీ పార్టీ డాక్టర్.పి రామకృష్ణ**

**అక్షర విజేత అనంతగిరి:**ప్రభుత్వాలు పోటి పడి చట్టాల్ని ఉల్లంఘిస్తుంటే వాటికి తొత్తులుగా ఆదివాసీ ఎమ్మెల్యేలు ఉన్నారని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్. పి రామక్రిష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు.బ్రిటీష్ హయాంలోనే 1917 లోనే భూబదాలయింపు నిషేధచట్టం తీసుకునిరాగా,భారత ప్రభుత్వం 1959,1970 లలో భూబదాలయింపు నిషేధచట్టం కొన్ని సవరణలతో మరింత కఠిన తరం చేయగా,ఇవేవి తెలియని ఎమ్మెల్యేలు వారి పార్టీ నాయకులు చెప్పినట్లు చేస్తున్నారని,యంగ్ డైనమిక్ ఎమ్మెల్యే అంటూ పొగుడుతూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవితో 1952కు ముందు నుండి ఏజెన్సీలో ఉంటున్న గిరిజనేతరులకు ఇల్లు కట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలని అసెంబ్లీలో మాట్లాడించిన విషయం విదితమే,గిరిజనేతరుల దగ్గర ఎమ్మెల్యే శిరీషా మార్కులు కొట్టేస్తుందని,అదే తెదేపా చెందిన రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన నాయకుడు ఒక ప్రకటనలో 1984-85లోనే తెదేపా ప్రభుత్వం



గిరిజనేతరులకు పక్క గృహాలను మంజూరు చేసిందని సర్క్యులర్ నెం,మెమో నెం,జిఓ నెంబర్లతో సహా రంపచోడవరం నియోజకవర్గంలో ఏ ఏ మండలిలో,ఏ ఏ గ్రామాలలో ఇచ్చిందో చెప్పారు.ప్రభుత్వాలే చట్టాలను ఇంత యధేచ్ఛగా చట్టాలను ఉల్లంఘిస్తే అమాయక ఆదివాసీల తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదివాసీ ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు.కూటమికి చెందిన పోలవరం ఆదివాసీ ఎమ్మెల్యే అయిన చిర్రి బాలరాజు ఎస్డీసీ వ్యవస్థనే రద్దు చేయించా నని,గిరిజనేతరులు సంఘాలు పెట్టుకొని పోరాడాలని సలహాలి చ్చారు.అలాగే మరో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి గిరిజనేత రులకు ఇల్లులివ్వాలంటారు.బీసీ కులానికి చెందిన వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపాలని వారి ఎమ్మెల్యేలు సభలో మాట్లాడుతుంటే అడ్డు కోవడం కూడా చేత కావటం లేదు.వారు వెళ్ళి ముఖ్యమంత్రిని కలిసి తమ సామాజిక వర్గాన్ని గిరిజన జాబితాలో కలపాలని అభ్యర్థిస్తుంటే ఆదివాసీ ఎమ్మెల్యేలు మాత్రం వ్యతిరేఖించకపోవడం విస్మయానికి గురి చేసిందని,బీసీ కులానికి చెందిన యాభై లక్షల మంది వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలిపితే ఎం జరుగుతుందో కనీసం ఆలోచిం చడం లేదంటే వీరు ఆదివాసిలకు ఎందుకు ప్రతినిధులయ్యారో అర్థం కావడం లేదు.వాల్మీకీ బోయలను గిరిజన జాబితాలో కలిపితే ఆదివాసీలు తీవ్రంగా నష్టతరని కనీసం కూటమి లో ఉన్న ఆదివాసీ నాయకులు గానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు గానీ మాట్లాడక పోవడం దేనికి సంకేతం అని,మేధా వులు,విద్యావంతులు ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ,పఢాయి భీ శిక్షణ కార్యక్రమం





**పాల్గొన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణీ ఎమ్ సంతోష్ కుమారి , జడ్పిటిసి దీసరి గంగరాజు,ఎంపిపి శెట్టి నీలవేణి..**

**అక్షరవిజేత, అనంతగిరి:**అనంతగిరి మండలం చిలకలగెడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అంగనవాడి కార్యకర్తలకు ఈ నెల 20-23 వ తేదీ వరకు జరుగుతున్న పోషణ్ భీ,పడాయి భీ కార్యక్రమంలో జడ్పీటీసీ దీసరి గంగరాజు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పోషణ్ భీ,పఢాయి భీ,శిక్షణ దేశంలో రాష్ట్రాల్లో అంగన్వాడీ వ్యవస్థ కీలకమైన పాత్ర పోషిస్తుంది. అంగన్వాడి కార్యకర్తలు ఇచ్చే వేతనం చాలిచాలని అయిన వారి విధులు గర్భిణీలు, బాలింతలు,తల్లి పిల్లల ఆరోగ్యం కాపాడడంలో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నారు .ఒకటవ సంవత్సరం నుండి రెండవ సంవత్సరం వరకు పిల్లాలకు లాలిస్తూ మూడోవ సంవత్సరం నుండి ఆట పాటలతో మంచి నడవడికతో బలపం పట్టి విద్యా బుద్ధులు నేర్పుతూ తల్లి తర్వాత తల్లి పాత్ర పోషిస్తూ ఎంతో మెలకువగా నడిపిస్తున్నారు. ఐదవ వ సంవత్సరం లోపు మంచి నడవడికతో కూడిన ఆలోచన కల్పిస్తే పాఠశాల ప్రాథమిక విద్యా బోధనలో కూడా మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో సమాజం మంచి మార్పు వైపు ప్రయాణిస్తారు.బాల్యంలో సరైన అవగాహన కల్పించకపోవడం వలన ఆకాతాయిలుగా మారి సమాజానికి చెడ్డ రేవడిగా మారుతున్నారు.ఇంటి దగ్గర తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఖచ్చితంగా ఉండాలి అంగన్వాడీ సెంటర్ లో టీచర్ పిల్లలకు పౌష్టికాహారం తో పాటు మంచి నడవడిక నేర్పాలని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చి దిద్దేలా ఉండాలని కోరారు. మండలంలో మారుమూల గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు లేవు,ప్రభుత్వం మంజూరు చేయాలని ఆ దిశగా ప్రజా ప్రతిని ధులుగా మా ప్రయత్నం చేస్తామని అంగన్వాడీ కార్యకర్తలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అంగన్వాడీల డిమాండ్స్ ప్రభుత్వం పరిష్కారం చేయాలని సభాముఖంగా కోరారు.ఈ శిక్షణ కార్యక్రమంలో చిలకలగెడ్డ సర్పంచ్ మజ్జి అప్పారావు, అంగన్వాడీ సూపర్ వైజర్స్ శాంతిప్రియ, రామయ్యమ్మ, శ్యామల,కుమారి,దాలిం బీడి,సునీత ఉన్నారు.అంగన్వాడీ యూని యన్ నాయకులు జి కళవతి,పి మంజుల,సాగర సుమిత్ర,కె పార్వతి,ఎమ్ సుబ్బలక్ష్మి,కొర్ర లక్ష్మి,కమిడి లక్ష్మి,బి సునీత,జి సింహాచలం,బి మంగ,ఎమ్ అరుణ,దేముడమ్మ ,కె శాంతిమణి,జి కుమారి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఈ జ్యూస్ తాగారంటే.. హార్ట్ ఎటాక్ భయం ఇక మర్చిపోవాల్సిందే..!



మండుటెండలతో జనాలు అల్లడిపోతున్నారు. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే సహజసిద్ధంగా శరీరాన్ని చల్లగా ఉంచడంలో కీరదోసకు మించిన ఆప్షన్ మరొకటి లేదు. కీర ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి..
కీరదోస ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉండటం వలన, అధిక రక్తపోటుతో బాధపడేవారికి ఇది మంచి ఎంపిక. వేసవిలో ప్రతిరోజూ కీరదోస జ్యూస్ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..కీరదోస జ్యూస్ మంచి డీటాక్స్ డ్రింక్‌గా కూడా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రతి ఉదయం ఈ కూరగాయల జ్యూస్ తాగడం వల్ల శరీరం నుంచి అవాంఛిత వ్యర్థాలను బయటకు పంపి శుభ్రపరచడంలో సహాయపడు తుంది. ఇది అనేక వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తుంది
ప్రతిరోజూ కీరదోస జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. బరువు కూడా త్వరగా తగ్గుతుంది. బెల్లీ ఫ్యాట్ కూడా కరిగిపోతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఊబకాయం ఉన్నవారికి కీరదోస జ్యూస్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ప్రతిరోజూ తినడం కూడా చాలా మంచిది.
వేసవి రోజుల్లో కీరదోస జ్యూస్ తాగడం వల్ల వేడి అనుభూతిని తగ్గి, శరీరం చల్లబడుతుంది. ఇది వడదెబ్బ నుంచి రక్షిస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే దీనిలోని పొటాషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. ఇది మన శరీరంలోని చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా ఇది గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.
కీరదోసలో విటమిన్ K ఎక్కువగా ఉంటుంది. ఇది గాయాల నుంచి రక్తస్రావం కాకుండా వెంటనే రక్తం గడ్డకట్టడానికి సహాయపడుతుంది. దీనిలోని మెగ్నీషియం బాగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుంది. ఇది శరీరానికి విశ్రాంతిని ఇవ్వడమే కాకుండా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది అజీర్ణం, గ్యాస్, మలబద్ధకాన్ని కూడా తగ్గిస్తుంది.


# పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించండి



**అక్షర విజేత టి.నరసాపురం:**ఏలూరు జిల్లా టి .నర్సాపురం మండలం లో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాల్సిందిగా కోరుతూ MPDO గారికి కోరడమైనది.. పంచాయతీ పరిపాలనతో పాటు సచివాలయ నిర్వహణ, వివిధ సర్వేలు మరియు PR APP నిర్వహణ, SWPC,పన్నులు వసూలు,మీటింగ్, క్లాప్ మిత్రలతో పనిచేయించుట,Pre Gpdp,ivrs calls, గ్రామ పంచాయతిలో మంచి నీటి నిర్వహణ మరియు మొదలైన కార్యక్రమాలు వలన కార్యదర్శులు తీవ్ర పని ఒత్తిడి కి గురి అవుతున్నారు.. సెలవు రోజుల్లో కూడా సర్వే ల పేరుతో అవిశ్రాంతంగా పనిచేస్తున్నందున అనారోగ్యం, మానసికంగా ఆవేదనకు గురవుతున్నామని గౌరవ విస్తరణాధికారి, పరిపాలనాధికారి వారికి వినతి పత్రం అందజేయటమైనది ఈ కార్యక్రమంలో మండలంలో ని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# వైసిపి జడ్పిటిసి ఘరానా మోసం

**డీజీపీని కలిసి ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ వెల్లడి..**



(TRUE TRANSLATION FROM TELUGU)

To
The Director General of Police,
Andhra Pradesh.

Sir,

[illegible]

Therefore, I request your kind authority to conduct legal enquiry about the illegal activities of [illegible] and get return my money from him by providing protection and do justice to me.

Yours faithfully
Sd/- xxxx
(INUGANTI RAJESH)
[illegible]

**అక్షరవిజేత,. లింగపాలెం:**భూముల కొనుగోలు వ్యవహారంపై లింగపాలెం జడ్పిటిసి హరినాథరాజ్ తనను మోసగించి రూ.1 కోటికి పైగా కాజేసాడంటూ లింగపాలెం మండలం ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి.రాజేష్ బాబు డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ములగలంపాడు సర్పంచ్ రాజేష్ గురువారం విలేకరులకు తెలిపారు. ఒంగోలులోని 22 ఏకి సంబంధించిన భూములను ఇప్పిస్తానంటూ జడ్పిటిసి తన వద్ద నుంచి రూ.50లక్షలు ఒకసారి, రెండోసారిరూ రూ. 60 లక్షలు తీసుకున్నాడని తెలిపారు.డబ్బు తీసుకున్న ఈయన భూములు ఇప్పించలేదని,తిరిగి డబ్బులు చెల్లించలేదని పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయంపై డీజీపీని కలిసి న్యాయం చేయాలని ఫిర్యాదు చేశానని సర్పంచ్ తెలిపారు. వ్యక్తిగతంగా తాను ఆర్థికంగా నష్టపోయానని సంబంధిత పోలీసు అధికారులు తనకు న్యాయం చేస్తారనే నమ్మకంతో ఉన్నానని ఈ సందర్భంగా ఈయన విలేకరులకు తెలిపారు.డీజీపీకి ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదులో జడ్పిటిసి కి సంబంధించిన పలు వ్యవహారాలపై ఫిర్యాదులో పేర్కొన్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ ఫిర్యాదుకు సంబంధించిన వివరాలపై డిఎస్పి రవిచంద్రన్ విలేకరులు వివరణ కోరగా సర్పంచ్ ఫిర్యాదు చేసింది వాస్తవమేనని తెలిపారు.దీనిపై దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పి పేర్కొన్నారు.

# మట్టి పాత్రలు మన్నికగా..!

వంట చేయడానికి మట్టి పాత్రలు ఉపయోగించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. మట్టితో తయారు చేసిన పాత్రలు, కుండల మీద సన్నని రంధ్రాలు ఉంటాయి. వీటివల్ల ఆహారం నెమ్మదిగా ఉడుకుతుంది. దీంతో ఆహారంలోని పోషకాలు ఆవిరి కాకుండా ఉంటాయి. అంతేకాదు మట్టి పాత్రల్లో వండేటప్పుడు నూనె ఎక్కువగా అవసరం ఉండదు. ఇలా ఎన్నో ప్రయోజనాలను అందించే మట్టి పాత్రలు చాలాకాలం మన్నికగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వాటి గురించి తెలుసుకుందాం.ముందుగా మట్టి పాత్రను రాత్రంతా నీళ్లలో నానబెట్టాలి. దీనివల్ల పాత్ర మీద ఉండే సన్నని రంధ్రాలు తేమను నింపుకుంటాయి. దీంతో మట్టి పాత్రను వేడి చేసినప్పుడు దానిమీద పగుళ్లు రావు.మట్టి పాత్రలో నీటిని నింపి స్టవ్ మీద పెట్టి చిన్న మంట మీద కొద్దిగా వేడి చేయాలి. తరవాత ఈ నీటిని పారబోసి పాత్రను వంటకు వాడుకుంటే చాలాకాలం మన్నికగా ఉంటుంది.మట్టి పాత్రలను పెద్ద మంట మీద పెట్టకూడదు. అలా పెడితే అవి ఎక్కువగా వేడెక్కి పగిలిపోతాయి. మంట ఎప్పుడూ మధ్య స్థాయి లేదా చిన్నగా ఉండాలి.మట్టి పాత్రల్లో వంట చేసేటప్పుడు వాటిలోని ఆహారాన్ని కలపడానికి స్టీల్ లేదా ఇనప గంటెలు వాడకూడదు. ఇవి వాడితే పాత్ర లోపలి భాగం దెబ్బతింటుంది. చెక్క లేదా సిలికాన్ గరిటెలు ఉపయోగించడం మంచిది.వంట పూర్తయిన తరవాత మట్టి పాత్రలను స్క్రబ్బర్‌తో మెల్లగా తోమాలి. ఎక్కువగా నీళ్లు పోస్తూ కడగాలి. ఏమాత్రం అశ్రద్ధ వహించినా పాత్రలు పగిలిపోతాయి. శుభ్రం చేసిన మట్టి పాత్రలను పలుచని గుడ్డతో తుడిచి గాలికి ఆరబెట్టాలి. తరవాత గుడ్డలో చుట్టి ఉంచితే వాటిపై దుమ్ము పడకుండా ఉంటుంది.

# మద్యం అలవాటు పోవాలంటే.. ఈ ఒక్క డ్రింక్ చాలు..

ఆల్కహాల్ తాగడానికి ఒకసారి అలవాటు పడితే మానటం అంత సులువు కాదు. పరిస్థితులు మానేయాలని చెబుతున్నా మనసు అటువైపే లాగుతుంది. మద్యం మానాలని మీరు ప్రయత్నిస్తుంటే డీ అడిక్షన్ సెంటర్‌కు పరుగులు పెట్టాల్సిన అవసరం లేదు. ఈ ఒక్క డ్రింక్ తాగండి చాలు.. సమస్య పరిష్కారం అవుతుంది.మద్యం విషానికంటే తక్కువ కాదు. ఇది స్లో పాయిజన్ లాంటిది. ఒక్కసారి ఇది శరీరంలోకి వెళితే దీని ప్రభావం వారం రోజుల వరకూ ఉంటుంది. ఈ ఒక్క అలవాటు మీ ఆయుష్షును తినేస్తుంది. ఆర్థిక పరిస్థితిని ఛిద్రం చేస్తుంది. మీ శరీరాన్ని రోగాలకు నిలయం చేసే ఈ దురలవాటును తక్షణమే మానుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం మీరు డీ అడిక్షన్ సెంటర్ల చుట్టూ తిరిగి డబ్బు ఖర్చు చేసుకోవాల్సిన అవసరం లేదు. కింద చెప్పిన విధంగా ఈ ఒక్క డ్రింక్ ఇంట్లోనే తయారు చేసుకుని తాగితే చాలు. మద్యం జోలికి వెళ్లాలని ఎప్పుడూ అనిపించదు.
రోజూ మద్యం తాగితే ఏమవుతుంది:ఆల్కహాల్ విషపూరితమైనది. మీ శరీరాన్ని ధ్వంసం చేస్తుంది. ఎలా అంటే, దీన్ని ఒకసారి తీసుకుంటే దాని ప్రభావం మీ శరీరంపై వారం రోజుల వరకూ పోదు. ఇది క్రమంగా మీ జీర్ణ వ్యవస్థను నాశనం చేస్తూ వస్తుంది. పేగు ఆరోగ్యాన్ని దెబ్బతీసి ఎనర్జీ లెవెల్స్ తగ్గిస్తుంది. దీనివల్ల ప్రధానంగా నాశనమయ్యే అవయవం కాలేయం. లివర్ మన శరీరంలో ఫిల్టరింగ్ ఫ్యాక్టరీ లాంటిది. జీర్ణక్రియలు సక్రమంగా జరగడంలో దీనిదే ముఖ్య పాత్ర. ఆల్కహాల్ అలవాటు ఉన్నవారిలో ఈ ప్రక్రియ గతి తప్పుతుంది. మద్యం కడుపులోకి వెళ్లినపుడు కాలేయం ఇతరత్రా శరీర విధులను ఆపేసి దీనినే జీర్ణం చేసేందుకు ప్రయత్నిస్తుంది. అంటే దీని ప్రభావం శరీరంపై ఎంతలా ఉంటుదో అర్థం చేసుకోవచ్చు. ఇంకో విషయం ఏంటంటే, మద్యం సేవించేవారి వయసు 20 కావచ్చు. 80 కావచ్చు. ఎఫెక్ట్ మాత్రం ఒకేలాగే ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ ఎలా మానాలి:**
పార్టీలు లేదా ఫంక్షన్లకు వెళ్లినపుడు ఫ్రెండ్స్, కొలీగ్స్, బంధువులు బలవంతం చేసినా కొందరు ఆల్కహాల్ ముట్టుకోరు. బదులుగా మాక్‌టెయిల్ తాగుతుంటారు. అయితే మద్యం అలవాటు ఉండి దూరంగా ఉండాలనుకునేవారు కళ్లెదుట ఆల్కహాల్ కనిపిస్తుంటే ఆగలేరు. ఈ టెమ్టింగ్ ఫీలింగ్ పోగొట్టుకునేందుకు ఈ సాధారణ చిట్కాను ఫాలో అవండి. ఒక గ్లాసు నీళ్లలో కొన్ని బిట్టర్ ఫ్లేవర్స్, ఆరెంజ్ స్లైస్ వేసుకుని తాగండి. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే మద్యం సేవించిన ఫీలింగ్ ఇస్తుంది. ఒకసారి ప్రయత్నించి చూడండి. మీకే తెలుస్తుంది.

# భారీ ఎన్ కౌంటర్.. 20మందికి పైగా మావోయిస్టుల మృతి

**ఎదురు కాల్పుల్లో ఓ జవాన్ మృతి**



**చత్తీస్గఢ్ మార్చి 20 :**ఛత్తీస్గఢ్ బీజాపూర్ - దంతెవాడ సరిహద్దుల్లోని అంద్రీ అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది.మావోయిస్టులకు, భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన భీకర కాల్పుల్లో 20 మందికి పైగా మావోలు మరణించారు. ఎదురుకాల్పుల్లో ఒక జవాను చనిపోయినట్లు సమాచారం. ఘటనాస్థలిలో ఆయుధాలు,పేలుడు పదార్థాలను భారీగా స్వాధీనం చేసుకున్నారు.కాగా కేంద్ర సర్కారు నక్సలిజం రహిత భారత్ కోసం తరచూ ఎన్ కౌంటర్లు జరుపుతున్న విషయం తెలిసిందే!

# పాల ఉత్పత్తికి దన్ను

**.న్యూఢిల్లీ:** దేశంలో పాల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2 పథకాలకు వ్యయాలను రూ.6,190 కోట్లకు పెంచిందిఈ మేరకు సవరించిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్జీఎం), నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డెయిరీ డెవల్పమెంట్ (ఎన్పీడీడీ)లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినట్టు కేంద్ర సమాచార, ప్రసారాలశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం తెలిపారు. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ పశుసంవర్ధక రంగంలో వృద్ధిని పెంచేందుకుగాను సవరించిన ఆర్జీఎంకు ఆమోదం తెలిపిందని కేంద్రం మంత్రి తెలిపారు. రూ.1,000 కోట్ల అదనపు వ్యయంతో సవరించిన ఆర్జీఎంను అమలు చేస్తారు. దీంతో 15వ ఆర్థిక సంఘం కాలంలో (2021-22 నుంచి 2025-26) మొత్తం వ్యయం రూ.3,400 కోట్లకు చేరుతుంది. సవరించిన ఎన్పీడీడీకి రూ.1,000 కోట్ల అదనపు కేటాయింపుతో 15వ ఆర్థిక సంఘం కాలంలో మొత్తం బడ్జెట్ రూ.2,790 కోట్లకు చేరుతుంది. కాగా రూ.2వేలలోపు బీమ్-యూపీఐ లావాదేవీలను ప్రోత్సహించడానికిగాను దాదాపు రూ.1,500 కోట్ల విలువైన ప్రోత్సాహకాల పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ఇది 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు వర్తిస్తుంది. ఇదిలా ఉండగా.. మహారాష్ట్రలో జేఎన్పీఏ పోర్ట్ (పగోటె) నుంచి చౌక్ (29.219కిలో మీటర్లు) వరకు 6 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా అసోంలో రూ.10, 601 .4కోట్లతో యూరియా ప్లాంట్ను ఏర్పాటు చేయడానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్సిగ్నల్ ఇచ్చింది.

# మన కష్టాలకు భగవంతుడే కారకుడా?

ఈనాడు జనులు లోకంలో తాము ఆశించినది ప్రాప్తించకపోతే భగవంతుడినే చూపిస్తూ వున్నారు. తమ స్వార్థం కోసమే భగవంతుడనే వాడు ఉన్నాడని అనుకుంటూ, ఆయనను నిందించే ప్రయత్నం గావిస్తూ వున్నాడు. అంటే భగవంతుడు ఎల్లవేలలా తనకు తృప్తిని కలిగించాలని కోరుకుంటున్నాడు. మరి తాను ఏమి చేస్తున్నాడు? భగవంతునికి తృప్తిని కలిగించే విషయాన్ని ఏనాడైనా ఆలోచించాడా? లేదే. భగవంతుడు కేవలం మంచినే ఆశ్రయిస్తాడనీ, ధర్మాన్నే అంటిపెట్టుకుని వుంటాడని అందరికీ తెల్సిన విషయమే కదా! మనలోని మంచి మనకన్నా భగవంతునికే ఎక్కువ తెలుసు. ఈ విషయాన్ని మనం విశ్వసిస్తున్నామని తెలుసుకోలేకపోవడమే మనలోని అజ్ఞానానికి నిదర్శనం. దైవం ఏదైనా ఎప్పుడైనా చేసాడు అనుకుంటే అది కేవలం మనలోని గుణదోషాలను నిర్మూలించడానికేనని విశ్వసించాలి. తల్లి తన బిడ్డకు ఆరోగ్యం చేకూరాలంటే, అనారోగ్యంగా వున్నప్పుడు చేదు కషాయం ఇస్తుంది. అయినంత మాత్రాన ఆ తల్లికి బిడ్డ మీద ప్రేమ లేదని అందామా? కావున అన్నీ మన మంచికే అని భావించాల్సి వుంది. ఏ రోగం నిమిత్తమై భగవంతుడు ఈ మందును అందించాడో అని మనం భావించాలి. మనం భగవంతుడు ఉన్నాడని నమ్మి ఆయనపై నమ్మకం ఉంచి ఆయనపై భారం వుంచాలి. భగవంతుడిని స్త్రీ అనీ, పురుషుడనీ, సంబంధాలతో గానీ, లింగభేదంతో గానీ చూడరాదు. రాధకు ఆధారం ధార అనగా ఒక విధంగా ఆరాధన. కృష్ణపరమాత్మకు పరమ భక్తురాలు రాధ. రాధ హృదయంలో నిరంతరమూ కృష్ణ చింతనే. ఆవిధంగానే మనం కూడా కృష్ణుని ఆరాధించడంతో మనలో రాధ ప్రేమతత్వాన్ని నింపుకోవాలి. ఈ దేహతత్వాన్ని మరచి రాధలాగా ప్రేమతత్వాన్ని పొందాలి. ప్రేమతత్వాన్ని పెంపొదించుకోవాలి. ఆ ప్రేమ స్వరూపుడైన శ్రీకృష్ణ పరమాత్మలో లీనం కావడమే మనకు మధుర భక్తి. ఈ మధుర భక్తితోనే ఆ మధుర నాథుడు మనకు గోచరించేది. అంతా ఆ శ్రీకృష్ణ పరమాత్మయే చూసుకుంటాడు.

# చిగురు కొమ్మలు కావివి చిత్రాల జీవులు!



పువ్వుల్లో దాగున్న పళ్లూ, సీతాకోక ఒళ్లూ నిజంగా అతిశయాలే.అంతకు ఎంత మాత్రమూ తీసిపోని అతిశయాలు ఈ జీవులు. ఎందుకంటే ఒంటి మీద లేలేత చిగుళ్లు మొలిచినట్టు, చిట్టి రెమ్మలు, తీగలూ పారినట్టు కనిపిస్తాయి ఈ ప్రాణులు. వీటిలో సంద్రంలో ఉండే సిత్రం ఒకటైతే చెట్టు కొమ్మల్లో రెమ్మల్లా కలిసిపోయేవి మరో రకం. ఎంత వింత ఇంత జీవులో... అని పాడుకునేలా ఎన్నో విశేషాలుఉన్నాయి వీటిలో! తెలుసుకుందాం పదండి..ఈ జీవిని చూడండి ఏదో కొమ్మలు, ఆకుల మధ్య దూరి చూస్తున్నట్టు కనిపిస్తుంది కదూ! కానీ ఆ ఆకులూ, చిగుళ్లలా కనిపిస్తున్నదీ దాని శరీరమే. దీని పేరు 'లీఫీ సీ డ్రాగన్'. బొమ్మల్లో మనకు కనిపించే డ్రాగన్లాంటి ఆకారంలో ఉండే సముద్రజీవి అన్నమాట. సీ హార్స్గా మనం పిలిచే నీటి గుర్రాల జాతికి చెందినది. ఈ జీవుల రూపమే కాదు, పుట్టుకా విచిత్రమే. ఇందులో మగవే పిల్లల్ని కంటాయి.జట్టుకట్టే ముందు రెండూ కలిసి అందమైన నృత్యం చేస్తాయి. ముఖ్యంగా సాయంత్రాలు ఇలా ఒకదాన్ని మరొకటి అనుకరిస్తూ డ్యాన్స్ చేస్తాయి. రెండిటికీ సమన్వయం కుదిరితే ఆడ సీ డ్రాగన్ గులాబీ రంగులో ఉండే వందా రెండు వందల గుడ్లను మగ దానికి బదిలీ చేస్తుంది.వీటిలో మగ వాటికి తోక అడుగు భాగంలో 'బ్రూడ్ ప్యాచ్'గా పిలిచే ప్రత్యేక నిర్మాణం ఉంటుంది. ఆడ డ్రాగన్ బదిలీ చేసిన గుడ్లు దీనికి అతుక్కుంటాయి. దాని ద్వారానే వాటికి ఆక్సిజన్ అందుతుంది.ఈ బ్రూడ్ ప్యాచ్లాంటి నిర్మాణంలోనే అవి ఫలదీకరణం చెందుతాయి. నాలుగైదు వారాల తర్వాత మగవే గుడ్డు నుంచి పిల్లల్ని బయటికి వచ్చేలా చేస్తాయి. ఇక, వీటి శరీరం చుట్టూ ఉన్న ఆకుల్లాంటి నిర్మాణాలు వాటి రక్షణ కోసమన్నమాట. నీళ్లలోని మొక్కలు, నాచులో కలిసిపోయేలా ఈ చిగుళ్లలాంటి వాటి రంగులను మార్చుకోగలవు కూడా. పెద్దగా ఈత రాని ఇవి అలా శత్రువుల నుంచి తప్పించుకుంటూ జీవిస్తాయి. ఇంతకీ, ఇవి ఆస్ట్రేలియా పడమర, దక్షిణ ప్రాంతాల్లోని సముద్రాల్లో ఉంటాయి. అంతేకాదు, ఈ జీవి దక్షిణ ఆస్ట్రేలియా ప్రాంతానికి సాగర చిహ్నం (మెరైన్ ఎంబ్లమ్) కూడా!తీగలో తీగనై: తాము నివసించే పరిసరాల్లో కలిసిపోయి తమని తాము కాపాడుకుంటూ, ఆహారాన్ని సంపాదిం చుకునేలా చిత్రమైన రూపాల్లో ఉంటాయి కొన్ని జీవులు. వాటిలో ఒకటే 'లైకేన్ కేటిడిడ్'. మిడతల జాతికి చెందిన ఇవి లేత ముదురు ఆకుపచ్చ రంగుల్లో సన్నటి దారాల్లా ఉండే తీగల గుంపుగా కనిపించే లైకేన్ అనే ఒక రకం మొక్కల్లాంటి వాటి మీద జీవిస్తాయి. లైకేన్ శిలీంధ్రం, శైవలాల కలయిక వల్ల ఏర్పడ్డ మొక్కను పోలిన నిర్మాణం. అయితే దీని ఆధారంగానే బతికే కేటిడిడ్లు అందులో కలిసిపోయేలా అచ్చం అవే రంగుల్లో ఉంటాయి. అంతేకాదు ఈ తీగలను పోలి ఉండేలా దీని కాళ్లు శరీరం నుంచి సన్నటి తీగల్లాంటి నిర్మాణాలూ పొడుచుకు వచ్చినట్టు ఉంటాయి. దీంతో లైకేన్ మీద ఇది నిలుచున్నా, నడిచినా అసలక్కడ ఒక కీటకం ఉంది అన్న విషయాన్ని గుర్తించడమే కష్టం.అందులో మిడతను కనిపెట్టడానికి ఎవరికైనా సమయం పడుతుంది.పచ్చటి, ఎండుటాకుల్లా ఉండే గొల్లభామలను మన దగ్గర చూస్తుంటాం కదా! అదిగో అదే జాతికి చెందింది ఈ చిత్రంలో కనిపిస్తున్న పురుగు. దీన్ని డ్రాగన్ మాంటిస్ అని పిలుస్తారు.

# జిల్లాలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బి యన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి, ఐపీఎస్**



**ములుగు ప్రతినిధి మార్చి 20:**ఈ నెల 21 వ తేది నుండి ఏప్రిల్ నెల 04 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి డా. శబరిష్.పి ఐపీఎస్ తెలిపారు.ములుగు జిల్లాలో 08 మండలాలలో 21 పరీక్షా కేంద్రాలలో 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్టరిత్య కఠిన చర్యలు తప్పవు..

**ఆన్లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.**
**సోషల్ మీడియా వేదికగా ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ లను ప్రమోట్ (ప్రోత్సాహించే) వారి సమాచారం జిల్లా పోలీసులకు అందించండి. : జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపియస్.**



**ములుగు ప్రతినిధి మార్చి 20 :**యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్లకు అలవాటు పడి, సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి, డబ్బులు కోల్పోయి అప్పులపాలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడిన, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.
ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువత దీనిపై ఆసక్తి చూపుతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్ఫ్లుఎన్సర్లు పై, కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫేక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని, గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ అక్రమ బెట్టింగ్ యాప్లను సోషల్ మీడియా వేదికగా ఎవరిపైనా ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదని, జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ప్రక్కల ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్ నందు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.

# వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేటలో మదీనా మసీదులో సీసీ కెమెరాలు







**ములుగు ప్రతినిధి మార్చి 20:**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట మదీనా మజీద్ లో సీసీ కెమెరాలను పెట్టాలనిఆ ములుగు జిల్లా పోలీస్,( ఎస్పి) గారి ఆదేశాల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటాపూర్ గారు మదీనా మజీద్ కమిటీకి ఆదేశించారు .లక్ష్మీదేవిపేట మదీనా మజీద్ వ్యవస్థాపక అధ్యక్షులు, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,తెలంగాణ స్టేట్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్,గురువారం మదీనా మజీద్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వెంకటాపూర్ ట్రైనింగ్ ఎస్సైలు చంద్రశేఖర్, నరేష్ లు, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, సోదరులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# రోజూ రాత్రి సజ్జలతో తయారు చేసిన రొట్టెలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..?

ఒకప్పుడు మన పూర్వీకులు చిరు ధాన్యాలనే ఆహారంగా తినేవారు. వారికి అన్నం సరిగ్గా లభించేది కాదు. దీంతో అన్నాన్ని ఎప్పుడో పండుగలు లేదా శుభ కార్యాల సమయంలోనే తినేవారు. రోజూమాత్రం చిరు ధాన్యాలనే తినేవారు. వాటిల్లో రాగులు, సజ్జలు, జొన్నలు ముఖ్య పాత్ర పోషిస్తాయి.చాలా మంది తిన్న ఆహారాల్లో జొన్నల తరువాతి స్థానంలో రాగులు నిలుస్తాయి. కేవలం మన దేశంలోనే కాదు, ఆఫ్రికా దేశాల వాసులు కూడా సజ్జలను అధికంగా తింటారు. అందుకనే వారు అంత దృఢంగా ఉంటారు. సజ్జల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. సజ్జలను పిండి చేసి దాంతో జావ లేదా రొట్టె, ఉప్మా వంటివి చేసి తినవచ్చు. సజ్జలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**షుగర్కు మెడిసిన్..**

100 గ్రాముల సజ్జలను తింటే మనకు సుమారుగా 378 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 73.97 గ్రాములు, ఫైబర్ 8.5 గ్రాములు, 10.67 గ్రాముల ప్రోటీన్లు, 4.07 గ్రాముల కొవ్వులు, బి కాంప్లెక్స్ విటమిన్లు, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, పొటాషియం, మెగ్నిషియం, కాపర్, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు మంచి మొత్తాల్లో లభిస్తాయి. అందువల్ల సజ్జలను పోషకాలకు నెలవుగా చెబుతారు. సజ్జలను రోజూ తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. పిండి పదార్థాలు అధికంగా ఉన్నప్పటికీ ఇవి త్వరగా రక్తంలో కలవవు. పైగా సజ్జల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు సజ్జలను తింటే షుగర్ లెవల్స్ను కంట్రోల్ లో ఉంచుకోవచ్చు. మధుమేహం అదుపులో ఉంటుంది. రోజూ రాత్రి పూట సజ్జలతో తయారు చేసిన రొట్టెలను తింటుంటే మేలు జరుగుతుంది.

**కొలెస్ట్రాల్కు..**

సజ్జలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్డీఎల్) పెరుగుతుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. సజ్జలను ఆహారంలో భాగం చేసుకుంటే ప్రోటీన్లు సైతం అధికంగానే లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందివ్వడంతోపాటు కండరాలను నిర్మిస్తాయి. దీంతో దేహం చక్కని ఆకృతిని పొందుతుంది. అలాగే సజ్జలను తింటే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**మహిళల సమస్యలకు..**

పాలిసిస్టిక్ ఓవరీ సింట్రోమ్తో బాధపడే మహిళలకు సంతానం కలిగే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. కానీ అలాంటి



మహిళలు రోజూ సజ్జలను తింటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి. పిల్లలు కలుగుతారు. సజ్జల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణక్రియ. మెరుగు పడేలా చేస్తుంది. వీటిని తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ ఉండవు రోజూ రాత్రి సజ్జలతో తయారు చేసిన జావ లేదా రొట్టెలను తింటే మలబద్దకం తగ్గుతుంది. సజ్జల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సహజసిద్ధమైన డిటాక్స్ గుణాలను కలిగి ఉంటాయి. అందు వల్ల సజ్జలను తింటే శరీరంలోని వ్యర్థాలు,టాక్సిన్లు బయటకు పోతాయి.ఇలా సజ్జలను ఆహారంలో భాగం చేసుకో వడం వల్ల అనేక వ్యాధులను తగ్గించుకోవడంతోపాటు పోషకాలు కూడా సమృద్ధిగా లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com